# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 198 | వరంగల్ | ఆదివారం, 26 ఏప్రిల్ 2026 | పేజీలు : 02




చీదర సరోజన, చీదర జగదీష్ గుప్తా మనవరాలు, చీదర సంతోష్ కుమార్ స్రవంతిల కుమార్తె సిరివల్లి నూతన వస్త్రాలంకరణ వేడుకలో సీనియర్ జర్నలిస్టు కమ్మగాని రమేష్ గౌడ్ పాల్గొని,చిన్నారిని ఆశీర్వదించారు.

## టీఆర్ఎస్‌తో ప్రజలకు

# అమ్మనై పాలన అందిస్త

- కేసీఆర్ ఆత్మలేని మరబొమ్మ..
- ఆయన గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బందీ అయ్యాడు
- మునీరాబాద్ వేదికగా టీఆర్ఎస్ పార్టీని ప్రకటించిన కల్వకుంట్ల కవిత



**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** అమ్మనై తెలంగాణ ప్రజలకు పరిపాలన అందిస్తానని కల్వకుంట్ల కవిత ప్రకటించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం (అద్వయ కన్వెన్షన్)లో శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీని ప్రకటించారు. కర్కోటక, రాక్షస రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమేసేందుకు టీఆర్ఎస్ పాంచజన్యాన్ని పూరిస్తున్నానని అన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానుల కోలాహలం మధ్య పార్టీ పేరును ప్రకటించారు. తన కోసం తరలివచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఉచిత విద్య, ఉచిత వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం అనే పంచ సూత్రాలే ఇరుసుగా తమ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఈ ఐదు రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమిస్తామని.. రెండున్నరేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చి ఆయా సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు. ఉద్యమకాలంలో ప్రజల కోసం పరితపించిన కేసీఆర్ ఇప్పుడు గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో బంది అయ్యారని.. ఆయన మన కేసీఆర్ కాదు మరబొమ్మ అన్నారు. తెలంగాణాకు ఏదైనా జరిగితే ప్రాణం పెట్టి పని చేసే పార్టీ కావాలని అందుకోసమే తాను టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు. అధికారంలోకి వస్తే అనేక హామీలను అమలు చేస్తామని ప్రజలకు వెంటనే సేవ చేస్తామని ప్రకటించారు. పలు కీలక హామీలను సభా వేదికగా తెలియజేశారు. కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ ప్రకటన సభకు తెలంగాణ నలు మూలల నుంచి జాగృతి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 1,500 బస్సులు, 2 వేలకు పైగా ఇతర వాహనాల్లో మునీరాబాద్ కు చేరుకున్నారు. సుమారు 40 వేల మంది కార్యకర్తలు తరలిరావడంతో సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. సభ అనంతరం కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయ్యింది. పార్టీ ప్రకటన అనంతరం క్యాడర్ తో కలిసి కల్వకుంట్ల కవిత భారీ ర్యాలీగా హైదరాబాద్ కు తిరిగివచ్చారు.






WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# స్వరలహరిలో పాట జోరు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలో శ్రీశారదా స్వరలహరి ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను అలరించింది. శనివారం స్థానిక గౌతమ్ మోడల్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ సంగీత విభావరికి ప్రముఖ గాయని, బ్యాంక్ ఆఫ్ బరోడా బెంగళూరు బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్యామల ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంగీత విభావరిలో పలువురు మెయిల్ సింగర్స్‌తో కలిసి శ్యామల ప్రసాద్ దాదాపు 60 పాటలు పాడారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాగిన సంగీత విభావరితో పాఠశాల ప్రాంగణం హోరెత్తిపోయింది. కార్యక్రమంలో శారదా స్వరలహరి గౌరవ సలహాదారు మోతె సురేందర్ రెడ్డి, అధ్యక్షులు శ్రీబాష్యం విష్ణుచరణ్, కార్యదర్శి డి.అరవిందా చారి, కోశాధికారి జి.వి.ఎస్ గిరి, సభ్యులు గొర్తి దుర్గా ప్రసాద్, పోతు అనిల్ బాబు, ఉప్పలంచి నరేందర్, కొండ శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, సరిత, సందెల రమేశ్, వీరస్వామి పాల్గొన్నారు. కాగా, కార్యక్రమానికి ముందుగా ప్రముఖ ఫ్లూటిస్ట్ వేణుమాధవ్ తన వేణుగానంతో ఆహుతులను అలరించారు.









## అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా విద్యార్థి మృతి

### మృతితో గూడూరులో విషాద ఛాయలు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** ట్రాక్టర్ ఇంజన్ మీద పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరులో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాసోజు ఉమా బ్రహ్మచారి దంపతుల ద్వితీయ కుమారుడు కాసోజు సాయి సంగీత్ (15) పదవ తరగతి పరీక్షలు పూర్తయిన తర్వాత ఇంటి వద్ద ఉంటున్నాడు. ఇంట్లో ఉన్న సాయిను గూడూరు అదే గ్రామానికి చెందిన యాదనాల నితిన్ ట్రాక్టర్ పై వ్యవసాయ భావి వద్దకు వెళ్లాలని ఇంటి వద్ద నుండి తీసుకువచ్చారు. ట్రాక్టర్ పై వ్యవసాయ భావి వద్దకు పోవుతుండగా మురుసుగడ్డ తండా మధ్యలో గల మూల మలుపూ వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గొయ్యిలో పడింది. ట్రాక్టర్ పై కూర్చున్న సాయి సంగీత్ గొయ్యిలో పడడంతో సాయి సంగీత్ పై ట్రాక్టర్ ఇంజన్ పడి చనిపోయారు. ట్రాక్టర్ నడపుతున్న మైనర్ బాలుడు నితిన్ ట్రాక్టర్ పై నుండి క్రిందికి దూకగా సాయి సంగీత్ అక్కడికక్కడే మృతి చెందారు. సంగీత్ మృతి చెందడంతో గూడూరు గ్రామంలో విషాదం నెలకొంది. స్నేహబంధం ప్రాణం తీసిందని సాయి సంగీత్ తల్లిదండ్రులు బోరున విలపించారు. మృతుడి తండ్రి బ్రహ్మచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు.



## బచ్చన్నపేట ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

**పాలకుర్తి వాణి, బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా శ్రీకాంత్ బాధ్యతలు స్వీకరించారు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన బదిలీల్లో భాగంగా విఆర్ నుంచి వచ్చిన ఆయన బచ్చన్నపేటకు నియమితులయ్యారు ఇక్కడ ఎస్సైగా చేసిన ఎస్ కె హమీద్ వరంగల్ విఆర్ కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ. మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు నేరాల నియంత్రణకు పెద్దపీట వేస్తామని ప్రజల సహకారంతోనే నేర రహిత సమాజం సాధ్యమవుతుందని ప్రజలు పోలీసులకు సమాచారం అందిస్తూ మండల శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. పోలీస్ సిబ్బందితోపాటు పలు పార్టీల నాయకులు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

## మలేరియా నివారణ అందరి బాధ్యత

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని కుసుంబాయి తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాపించే వ్యాధి కాబట్టి, గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్త పేరుకుపోకుండా చూడటం మరియు రాత్రి వేళల్లో దోమల నివారణ చర్యలు పాటించడం ద్వారా మలేరియాను అరికట్టవచ్చని తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, రామన్నగూడెం ప్రాంతంలో నీరు నిల్వ ఉన్న చోట మురుగును తొలగించడంతో పాటు మురికి ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు ఘనంగా పాలాభిషేకం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్య దైవం, కులదేవత శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి జయంతిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక ప్రకటన నేపథ్యంలో ముఖ్యమంత్రి, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం యువజన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. కాల్వ సుజాత, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కులస్తులకు పెద్దపీట వేశారని ఎన్నడూ ఏ ప్రభుత్వం లో లేని విధంగా వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.

## నేడు ఎంపీ చామల పర్యటన

**పాలకుర్తి వాణి, జనగామ :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జనగామ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు TGRTA మెంబెర్ చిలువేరు అభిగౌడ్ తెలిపారు.జనగామ, పెంబర్తి, వెల్దండ, నర్మేట్ట, తారిగొప్పుల,కూటిగల్ లో పర్యటించి పలు శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, నాయకులు పాల్గొనాలని అభిగౌడ్ కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341